# వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం


స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 24: మండల కేంద్రమైన అన్నపురెడ్డిపల్లిలోని శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీస్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. దసరా పవిత్రోత్సవాల సందర్భంగా ఆలయంలో మంగళవారం శ్రీస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పురోహితుడు ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో పురోహితులు వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా శ్రీస్వామి వారి కల్యాణం జరిపించారు. భక్తులు ఆలయంలో పూజలు చేసి స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు.

# చెక్‌పోస్టు వద్ద రూ.2.55 లక్షల పట్టివేత

అశ్వారావుపేట, అక్టోబర్ 24: ఎటువంటి ఆధారాలు లేకుండా నగదు తీసుకెళుతున్న ఇద్దరు వ్యక్తుల నుంచి రూ.2.55 లక్షల నగుదును స్థానిక పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. ఏపీలోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడేనికి చెందిన సుధాకర్‌రెడ్డి, తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన అజయ్‌కుమార్ హైదరాబాద్ తమ తమ కార్లలో హైదరాబాద్ వెళ్తున్నారు. వీరి వాహనాల తనిఖీల్లో సుధాకర్‌రెడ్డి వద్ద రూ.1.84 లక్షలు, అజయ్ కుమార్ వద్ద రూ.71 వేలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నగదుకు సరైన ఆధారాలు చూపకపోవడంతో వాటిని సీజ్ చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి

ములకలపల్లి, అక్టోబర్ 24: కోడిపందేల స్థావరంపై పోలీసులు దాడిచేసిన ఘటన మండలంలోని కొత్తూరులో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై సాయికిశోర్‌రెడ్డి కథనం ప్రకారం.. కొత్తూరు గ్రామ శివారులో కొందరు కోడిపండేలు నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు ఆ స్థావరంపై దాడిచేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.10,620 నగదు, రెండు కోడి పుంజులు, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# ప్రయాణం.. ప్రమాదకరం..

ఆటో డ్రైవర్లు, ఓనర్లు తమ ఆటోల్లో ప్రయాణికులను (కూలీలు)ను పరిమితికి మించి ఎక్కించి ప్రమాదకరంగా వాహనాలను నడుపుతున్నారు. పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహించి ప్రమాదాలపై చైతన్యం కల్పిస్తున్నా.. వారు పెడ చెవిన పెడుతున్నారు. కొన్ని రోజులుగా అన్నపురెడ్డిపల్లి, పెనుబల్లి, దమ్మపేట మండలాల నుంచి చంద్రుగొండ, జూలూరుపాడు, కొత్తగూడెం మండలాలకు సుమారు 50 ఆటోల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో అధిక సంఖ్యలో కూలీలతో ఆటోలు ప్రయాణిస్తున్నాయి. ముఖ్యంగా జాతీయ రహదారి (విజయవాడ – జగ్దల్‌పూర్)పై ప్రయాణించే ఈ ఆటోల్లో ఒక్కో దాంటోల మహిళలు, పురుషులు, పిల్లలు కలిసి ఆడ, 20 నుంచి 25 మంది వరకు ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. **–చంద్రుగొండ, ఆగస్టు 24**



# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఈ ఎన్నికల్లో కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయం
- బీఆర్‌ఎస్‌లో చేరికల సభలో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా


బీఆర్‌ఎస్‌లో చేరిన అశ్వారావుపేట మండలం ఏఎస్‌ఆర్ నగర్‌కు చెందిన 10 కుటుంబాల వారితో ఎమ్మెల్యే మెచ్చా

అశ్వారావుపేట, అక్టోబర్ 24: బీఆర్‌ఎస్ నేతృత్వంలోని సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిలో ప్రజలు కూడా బాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. అశ్వారావుపేట మండలం ఏఎస్‌ఆర్ నగర్‌కు చెందిన 10 కుటుంబాల వారు వైస్ ఎంపీపీ చిట్లూరి ఫణీంద్ర, పార్టీ గ్రామ అధ్యక్షుడు చిప్పనపల్లి బజారయ్య ఆధ్వర్యంలో దమ్మపేట మండలం తాటి సుబ్బన్నగూడెంలోని తన నివాసంలో సోమవారం బీఆర్‌ఎస్‌లో చేశారు. వీరందరికీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మరింత అభివృద్ధి జరగాలన్నా, మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకే ప్రజలంతా ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తారని స్పష్టం చేశారు. మరోసారి కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నుంచి పోటీ చేస్తున్న తనకు నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజారిటీతో అందించాలని కోరారు. పార్టీలో చేరినవంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. కాగా, పార్టీలో చేరిన వారిలో కోటగిరి కిశోర్, పుత్తూరు కిశోర్ రాజ్, తిరునాళ్ల భాస్కర్, పెద్దిరాజు, నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్, అశ్వారావుపేటలో ఎమ్మెల్యే మెచ్చా చేపట్టిన అభివృద్ధి పనులు తమను ఆకర్షించాయని అన్నారు. అందుకే తామంతా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. బీఆర్‌ఎస్ గెలుపునకు తమవంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. పాలకవర్గ సభ్యుడు చిప్పనపల్లి శ్రీను, బీఆర్‌ఎస్ నాయకులు తగరం హరికృష్ణ, గంధం ఆనంద్, నందికోల వెంకన్నబాబు పాల్గొన్నారు.

- మహిషాసుర మర్దిని, రాజరాజేశ్వరిగా అమ్మవారు
- నియోజకవర్గంలో ముగిసిన విజయదశమి వేడుకలు

# శమీ శమయతే..


అశ్వారావుపేట టౌన్: మహిషాసుర మర్దిని అవతారంలో అమ్మవారు

అశ్వారావుపేట/ అశ్వారావుపేట రూరల్/ అశ్వారావుపేట టౌన్/ చంద్రుగొండ/ దమ్మపేట రూరల్/ దమ్మపేట, అక్టోబర్ 24: మండపాల్లో కొలువుదీరిన అమ్మవారు నవరాత్రి వేడుకల్లో చివరి రోజు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. అశ్వారావుపేట, ఇల్లెందు నియోజకవర్గాల్లో విజయ దశమి వేడుకలు మంగళవారంతో ముగిశాయి. పది రోజులుగా ఆలయాలు, ప్రత్యేక మండపాల్లో అమ్మవారు వివిధ అవతారాల్లో భక్తులకు కన్పించిన అమ్మవారు.. చివరి రోజు మహిషాసుర మర్దినిగా, రాజరాజేశ్వరీదేవిగా దర్శనమివ్వడంతో భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. చెడుపై మంచి సాధించే విజయానికి చిహ్నంగా భావించే ఈ దసరా పండుగను ప్రజలంతా సంతోషంగా జరుపుకున్నారు. సాయంత్రం వేళ ఆలయాలకు వెళ్లి ఉసిరి చెట్టు వద్ద 'శమీ శమయతే పాపం, శమీ శత్రు వినాశనం, అర్జునస్య ధనుర్ధారి, రామస్య ప్రియదర్శిని' అంటూ పూజలు చేశారు. కాగా, అశ్వారావుపేట కన్యకా పరమేశ్వరీ ఆలయంలో అమ్మవారికి దర్శించుకున్న ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, బీఆర్‌ఎస్ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాశ్‌రావు, మండల సమన్వయ కమిటీ సభ్యుడు తాడేపల్లి రవి.. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ఆలయాలు, ప్రత్యేక మండపాల్లో నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జమ్మి చెట్ల వద్ద శమీ పూజలు చేశారు. కాగా, ఆఖరి రోజైన సోమవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగశ్వరరావు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు, జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు మండలంలోని ముష్టిబండ చెరువు కట్ట వద్ద బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. అదే గ్రామంలో ఉన్న దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.


దమ్మపేట రూరల్: అమ్మవారికి పూజలు చేస్తున్న మెచ్చా


అశ్వారావుపేటలో..


అశ్వారావుపేట టౌన్‌లో..


అశ్వారావుపేట రూరల్‌లో..


దమ్మపేట: అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు


అశ్వారావుపేటలో..


అశ్వారావుపేట రూరల్‌లో..